క్లుప్తంగా

7న ఐటీఐలో జాబ్‌మేళా

తంబళ్లపల్లె : స్థానిక టీఎస్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 7న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాకు తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఐటీఐ, ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, డిప్లమా, డిగ్రీ చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. హాజరయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, బయోడేటాతో హాజరు కావాలని సూచించారు.

ఇష్టంతో పని చేస్తే సంస్థ అభివృద్ధి



మాట్లాడుతున్న డీఎం వెంకటరమణారెడ్డి

మదనపల్లె సిటీ : సిబ్బంది ఇష్టంతో పని చేస్తే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్టీసీ వన్‌డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏప్రిల్‌లో కెఎంపిఎల్, ఈపీకె, ఓఆర్‌లలో రీజియన్‌లో మొదటి స్థానం నిలిచిందన్నారు. ఎండల ప్రభావం అధికంగా ఉన్నందున డ్రైవర్లు, కండక్టర్లు తగిన నీరు తాగి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి



వలసపల్లె పంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న జన్నే రాజేంద్రనాయునివారు

మదనపల్లె : ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. మండలంలో శుక్రవారం జరిగిన ప్రచారంలో బీసీ నాయకులు జన్నే రాజేంద్రనాయునివారు వలసపల్లె పంచాయతీ మల్లయ్యదేవరపల్లె, వలసమూల, పెద్దచిన్నయ్యగారిపల్లె గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి... ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై.రాజానాయుడు, పి.వెంకటరమణ, మస్తాన్‌నాయుడు, భాస్కర్, బాబు, గోపాల్, గోపాలకృష్ణ, డి.నారాయణ, పి.భాస్కర తదితరులు పాల్గొన్నారు.

- మంత్రికి పైనాపిల్ గజమాలతో ఘన స్వాగతం



పైనాపిల్ గజమాలతో మంత్రికి ఘనస్వాగతం పలుకుతున్న మదనపల్లె మార్కెట్‌కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, నాయకులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ప్రచారంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించండి.. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శనివారం కోసువారిపల్లె పంచాయతీలో సర్పంచ్ విజయలక్ష్మీ రఘునాథ్, వైస్ ఎంపీపీ శ్యామల కోటిరెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఐదేళ్లలో జరిగిన సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మరోమారు పార్టీని ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గతంలో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ ఇవ్వడంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తంబళ్లపల్లెపై ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు, మౌలిక వసతులతో పాటు మల్లయ్యకొండ ఆలయ పునఃనిర్మాణం, రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. మళ్లీ భావితరాల భవిష్యత్తుకు మరోమారు సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, మండల అభివృద్ధికమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, నాయకులు శివశంకర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, హరీష్, ఖాదర్‌బాషా, షాదిక్, కోటిరెడ్డి, శివాకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తంబళ్లపల్లె ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



బి.కొత్తకోట : బయ్యప్పగారిపల్లెలో కవితమ్మ ప్రచారం

ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

బి.కొత్తకోట : ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఆకాంక్షించే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బి.కొత్తకోట పట్టణంలోని నగరపంచాయతీ వీధి, బైపాస్‌రోడ్డు, బలిజవీధి, అంబేడ్కర్ నగర్, దిగువబస్టాండ్, మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల వద్దకు వెళ్లి ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట అభివృద్ధిని కాంక్షించి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేశామని, గతంలో జరగని అభివృద్ధిని బి.కొత్తకోటలో చేసి చూపించామని వివరించారు. మురుగునీటి కాలువలు, సిమెంటురోడ్లు వేయించామన్నారు. అమృత్ పథకం కింద క్రితం రూ.5.11 కోట్లు మంజూరవగా 3,500 ఇళ్లకు తాగునీటి కొళాయిలు ఇచ్చే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. సంతబజారులో 9లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో ట్యాంకును నిర్మాణం, నాలుగు బోర్ల నుంచి నీటిని ఒకచోట నింపి సరఫరా చేసేందుకు వీలుగా సంపు నిర్మాణం, సంతబజారు, బీసీకాలనీల్లో 3.6 కిలోమీటర్ల తాగునీటి పైప్‌లైన్ ప్రతిపాదన చేశామన్నారు. నగర పంచాయతీలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ల్యాడ్స్ కింద రూ.50 లక్షలతో రోడ్లు, కాలువలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.కోటితో రోడ్లు, మురికినీటి కాలువ పనులు, 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన రూ.50లక్షల నిధులతో పనులు పూర్తి చేశామన్నారు. బి.కొత్తకోటలో పేదలకు 1,351 మంది పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయగా అదనంగా మరో 1,005 మంది పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చామన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్, మాజీ ఉపసర్పంచు మాలిక్, షేక్ జాబీర్, బలరాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అయూబ్, జాఫర్‌బాషా, శెట్టిపల్లె రమేష్‌రెడ్డి, రాయలసీమ రమేష్‌రెడ్డి, సల్మాన్, సద్దాం, జీవీ.రామకృష్ణ, ఫయాజ్, సూరి, మంజు, అంజమ్మ, నగీనా పాల్గొన్నారు.

ఆదరించండి అండగా ఉంటాం

బి.కొత్తకోట : గత ఎన్నికల్లో ఆదరించినట్లుగానే ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని ఆదరించాలని ఆయన సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని బయ్యప్పగారిపల్లె పంచాయతీలోని చేదబావిపల్లె, పప్పిరెడ్డిగారిపల్లె, బయ్యప్పగారిపల్లె, ఎర్రగుంట్ల, పాముూరివారిపల్లె, మొగసాలమర్రి, పెమ్మన్నగారిపల్లె, ఉలవలవారిపల్లె, గట్టుమీద హరిజనవాడల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్ర, సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎస్.సురేష్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మిదేవి, నాగిరెడ్డి, ఉమామహేశ్వరీ, ఎంపీటీసీలు రమాదేవి, రామసుబ్బారెడ్డి, విమలమ్మ, రామ్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, అమరనాథ్‌రెడ్డి, బయ్యారెడ్డి, లోకనాథరెడ్డి పాల్గొన్నారు.

5, 6న పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

తంబళ్లపల్లె : తంబళ్లపల్లె నియోజక వర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌ను ఈనెల 5, 6 తేదీలలో కురబలకోట మండలంలోని అంగళ్లు జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకోవచ్చని ఈఆర్‌ఓ రాఘవేంద్ర శుక్రవారం తెలిపారు. పోలింగ్ విధులు, ఎన్నికలకు సంబంధించి ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, అత్యవసర సర్వీసులకు సంబంధించిన వారు ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.

ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం



మిట్టయంబాడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్

రామసముద్రం : ప్రజలకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకుందామని మదనపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ కోరారు. శుక్రవారం సాయంత్రం రామసముద్రం మండలంలో నిస్సార్ అహమ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మిట్టయంబాడి, కుదురుచీమనపల్లె, రాగిమాకులపల్లె, ఊలపాడు పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, జెడ్పిటిసి రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎక్స్‌క్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, గెవన్న, సుబ్బారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బుడ్డారెడ్డి, రవి, అంజిరెడ్డి, కిచ్చిలి మోహన్‌రెడ్డి, మంత్రి శేఖర్, కృష్ణారెడ్డి, చిన్నప్పరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, గంగప్ప, సుధాకర్‌రెడ్డి, రెడ్డివీరేగౌడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి



పెద్దతిప్పసముద్రంలో ఎన్నికల ప్రచార దృశ్యం

పెద్దతిప్పసముద్రం : రాజంపేట ఎంపీ, తంబళ్లపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతిలో వారంతా విసతంగా పర్యటించారు. గత ఐదేళ్ల పాలనలో పార్టీలకు అతీతంగా జరిగిన అభివృద్ధిని ప్రజలకు క్షుణంగా వివరించారు. మాట తప్పని నాయకుడిగా వైఎస్ జగన్ చేసిన మేలును మరువకుండా ప్రజలంతా సహకరించాలని కోరారు. టీడీపీ నాయకులు చెప్పే కల్లి బోల్లి మాటలను నమ్మి ప్రజలు మోసపోరాదని హితవు పలికారు. ప్రచారంలో మహమూద్, శివన్న, కొండా సిద్ధార్థ,పప్పు రాజారెడ్డి, గణపతిరెడ్డి, డ్రిప్ రమణ, సుబ్బరాం, శోభా, శంకర్, రియాసత్ అలీఖాన్,అనిత,చెట్ల వెంకరెడ్డి, మొరుంపల్లి భాస్కర్‌రెడ్డి, సందీప్ అరవింద్, మునిరెడ్డి,చక్రవర్తి,పాల శీనా, గొర్ల శీనా, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మీపతి కుంచే శ్రీనివాస్, సురేంద్రరెడ్డి, సుబ్బారెడ్డి, ఖాదర్‌వలి, పూల గిరీష్, ఉత్తన్న, పీఎస్ మధు, కార్యం చంద్ర, పీఎస్ మధు తదితరులు పాల్గొన్నారు.

బసినికొండ దర్గా పీఠాధిపతితో మంత్రి



బసినికొండ దర్గా పీఠాధిపతి స్వగృహంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మదనపల్లె : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం బసినికొండ దర్గా పీఠాధిపతి కే.ఎస్.ఎస్.బి. నూర్‌బాబాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మదనపల్లె పర్యటనలో భాగంగా వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ ఖాదర్‌బాషా, హజ్‌కమిటీ మెంబర్ ఖాదర్‌బాషా, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లాతో కలసి బసినికొండ పంచాయతీలోని నూర్‌బాబా ఇంటికి వెళ్లిన మంత్రికి ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం టోపీ, రుమాలు ధరింపజేసి, చేతికి రక్ష కట్టారు. అనంతరం పీఠాధిపతి నూర్‌బాబా దర్గా అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, నాయకులు ఎన్.శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, లియాఖత్‌అలీ, దండాలరవిచంద్రారెడ్డి, బావాజీ, అస్లాంమురాదీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోని చూసి మోసపోకండి

ములకలచెరువు : టీడీపీ మేనిఫెస్టోని చూసి మోసపోకండి అంటూ వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు హితబోధ చేశారు. శుక్రవారం మండలంలోని బురకాయలకోట పంచాయతీలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఓడించినట్లే టీడీపీని ఓడించాలని ప్రజలకు సూచించారు. జగనన్న పార్టీలకు అతీరంగా సంక్షేమ పథకాలు అందించారని, మరో సారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. రాజంపేట ఎంపీగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచు వై.విజయమ్మ, మాజీ ఎంపీటీసీ వై.రవిశేఖర్‌రెడ్డి, నాయకులు ఫకృద్దీన్, గోళ్లపల్లి రాజారెడ్డి, మంజునాథ్, విజయ్‌కుమార్‌రాజు, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



బురకాయలకోటలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

పెద్దమండ్యం : చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని ఎస్‌ోపల్లె పంచాయతీ కలిచెర్ల పాతూరు, బస్టాండుల్లో శుక్రవారం జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గతంలో అధికారంలోకి వచ్చాక చేతులెత్తేశారన్నారు. ప్రజలను మరోసారి అమలుకు సాధ్యం కాని హామీలను ప్రకటించి అందలం ఎక్కాలనే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీరమ్మ, మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్ బుక్కే పద్మావతమ్మ, మాజీ సర్పంచ్ నజీర్‌అహ్మద్, నాయకులు బి. తిరుపాల్‌నాయక్, వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ రెడ్డెప్ప, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డి కులస్థులు అందరినీ కలుపుకొనిపోవాలి

- వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో గణనీయమైన అభివృద్ధి
- మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి
- రాష్ట్ర విభజనకు కారకుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి
- రెడ్డి సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



రెడ్డి సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి తదితరులు

మదనపల్లె: రాష్ట్రంలోని మిగిలిన కులాలన్నింటినీ కలుపుకుని, రెడ్డికులస్తులు ముందుకు తీసుకెళ్లేలా ఉండాలని, నమ్మితే తప్పక ఆదుకుంటారు. అండగా నిలుస్తారనే నమ్మకం కలిగించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం జరిగింది. అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథరెడ్డి, సెక్రటరీ డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, నాయకులు ఎస్.శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో మైనారిటీ సోదరులు పూర్తి సహకారాన్ని వైఎస్సార్‌సీపీకి అందిస్తున్నందున, రాష్ట్రం మొత్తం మీద బేరీజు వేసుకుని మైనారిటీలకు గతంలో 4 సీట్లు ఇస్తే... ఈ ఎన్నికల్లో 7 ఎమ్మెల్యే సీట్లు కేటాయించామన్నారు. మదనపల్లెలో మైనారిటీ అభ్యర్థికి సీటు కేటాయించాల్సి రావడంతో రెడ్డికులస్థులకు ఇవ్వలేకపోయామని, దీన్ని పెద్దమనస్సుతో అర్థం చేసుకుని, రెడ్డికులస్థులందరూ సంఘటితంగా ఏకమై వైఎస్సార్‌సీపీ గెలుపుకు కృషిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో మదనపల్లెలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రిగా కోరిన పనులన్నీ చేశామన్నారు. మిథున్‌రెడ్డి ఎంపీగా...బీటీ కళాశాలను ప్రభుత్వపరం చేయడంతో పాటుగా యూనివర్సిటీగా ఏర్పాటు చేసేందుకు జీఓ మంజూరు చేయించారన్నారు. ఇలాంటి మరెన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఐదేళ్లలో సీఎం జగన్ పాలనలో జరిగిన మంచిని అందరికీ తెలిపేలా, కులాలతో పనిలేకుండా, అందరినీ ముందుకు నడిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి సహకరించి, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి చరిత్ర చాలా పెద్దదన్నారు. సమైక్యాంధ్ర కోసం తామంతా పోరాటాలు చేస్తుంటే, మిథున్‌రెడ్డి ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తే... హోంమంత్రి చిదంబరం కాళ్లు పట్టుకుని రాష్ట్రం విడిపోయేందుకు సహకరిస్తాను. జగన్‌ని నిలువరిస్తాను అంటూ మహానేత వైఎస్సార్ కుటుంబంపై కక్ష కట్టి రాష్ట్రానికి, రాజకీయభిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన కుట్రదారుడు కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా...లాస్ట్ బాల్ అంటూ అబద్ధాలు చెప్పి రాష్ట్రవిభజనకు కారకుడయ్యాడన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం కోరిక మేరకు వేమన విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని, కాంపౌండ్‌వాల్, రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ మనలో మనకు ఎన్ని విభేదాలున్నా, రెడ్డి కులస్తులు అందరినీ కలుపుకుని, ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషిచేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ..మదనపల్లె చరిత్రలో ఎవరైనా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారంటే..దాని వెనుక రెడ్డిసంఘం సహకారం, కృషి ఉంటే తప్ప సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో రెడ్డిసంక్షేమసంఘం సభ్యులు తట్టి శ్రీనివాసులురెడ్డి, సుధాకరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, అంకిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్టీసీ రామలింగారెడ్డి, రంగారెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు దేశాయ్ జయదేవ్‌రెడ్డి, డాక్టర్ ఏవీ.సుబ్బారెడ్డి, దండు కృష్ణారెడ్డి, దండాల రవిచంద్రారెడ్డి, బాలగంగాధరరెడ్డి, సాయిశేఖర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, మధుసూదనరెడ్డి, శరత్‌రెడ్డి, కౌన్సిలర్ గిరిజ, భార్గవిరెడ్డి, జెడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.